RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 ఆదివారం18 మే 2025

Digital Edition

# ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు



మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీలో మహిళలకు గుడ్ న్యూస్ చెప్పారు. ఏపీలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలులోకి రానున్నట్లు పేర్కొన్నారు. ఏపీలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కలిపిస్తున్నట్టు తెలిపారు సీఎం చంద్రబాబు నాయుడు.కర్నూలులో నిర్వహించిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు. ఏపీలో ఫ్రీ బస్సు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చింది కూటమి ప్రభుత్వం. అయితే అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా కూడా%౦% ఏపీలో ఫ్రీ బస్సు పథకాన్ని మాత్రం అమలు చేయలేక పోయింది ప్రభుత్వం. దీనిపై అనేక విమర్శలు కూడా వచ్చాయి. అయితే ఈ నేపథ్యంలోనే తాజాగా సీఎం చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఫ్రీ బస్సు పథకాన్ని అమలు చేయబోతున్నట్లు వివరించారు. దీనిపై త్వరలోనే విధివిధానాలు రాబోతున్నాయి.



# రేవంత్ ప్రభుత్వంపై రఘునందన్ రావు ప్రశంసలు

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలోని రేవంత్ సర్కార్ పాలనపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రశంసల వర్షం కురిపించారు. రాష్ట్రంలో భూభారతి చట్టం తీసుకువచ్చినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.గత పదేళ్లలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రైతులను ధరణి పేరుతో ఏడిపించిందని వ్యాఖ్యలు చేశారు. ఈ చట్టం రైతులకు ఉపయోగపడే విధంగా ఉందని ఎంపీ రఘునందన్ రావు చెప్పారు. ఈ క్రమంలోనే దుబ్బాక ను ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసి నియోజకవర్గ ప్రజల కలలను నిజం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆయన కోరారు. దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసేందుకు.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమానికి ముందే ఈ ప్రాంత ప్రజలు దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.




# దేశానికి ఆదర్శంగా భూభారతి



మన సాక్షి గొంతుక డెస్క్ భారతి చట్టంలో ప్రభుత్వ స్వార్థం ఎంత మాత్రం లేదని.. రైతుల శ్రేయస్సు కోసమే తీసుకువచ్చారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మినిస్టర్ గా నేను మా స్వార్థం కోసం ఈ చట్టాన్ని చేయలేదు 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి అందులో ఉన్న ముఖ్యమైన అంశాలను తీసుకుని వేలాదిమంది అభిప్రాయాలను తీసుకొని మీరు నచ్చిన, మెచ్చిన చట్టమే భూ భారతి చట్టం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్



మన సాక్షి గొంతుక డెస్క్ నకిలీ విత్తనాలు అమ్ముతూ రైతులను మోసం చేసే కంపెనీలు, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్రెడ్డి ఆదేశించారు. నిందితులు ఎంతటివారైనా ఉపేక్షించవద్దని, పీడీ యాక్ట్ నమోదు చేయాలని చెప్పారు. శుక్రవారం సెక్రటేరియెట్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి వానాకాలం పంటల సాగుపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వానాకాలం పంటల సాగుకు సన్నద్ధంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు.ఎవరినీ ఉపేక్షించకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి.

# ఇద్దరు ఐసీస్ ఉగ్రవాదులు అరెస్టు

మన సాక్షి గొంతుక డెస్క్ ముంబై విమానాశ్రయంలో ఉగ్రవాద సంస్థ ఐసిస్ స్లీపర్ సెల్‌లో భాగమైన ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఎ) అధికారులు శనివారం తెలిపారు2023లో మహారాష్ట్రలోని పూణేలో ఐఈడీల తయారీ, పరీక్షలకు సంబంధించిన కేసులో వీరిద్దరూ వాంటెడ్‌గా ఉన్న అబ్దుల్లా ఫయాజ్ షేక్ అలియాస్ 'డైపర్‌వాలా', తల్హా ఖాన్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు.వీరు ఇండోనేషియాలోని జకార్తా నుండి భారత్‌కు తిరిగి వచ్చారని.. గత రాత్రి ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ 2 వద్ద ఇమ్మిగ్రేషన్ అధికారులు వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అనంతరం ఎన్ఐఏ బృందం వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇద్దరు నిందితులు రెండేళ్లకు పైగా పరారీలో ఉన్నారని.. వారిపై ముంబైలోని ఎన్ఐఎ ప్రత్యేక కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్లు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు.



## లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న

# పసుపులేటి పవన్ కుమార్...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 17 హైదరాబాద్ భువనగిరి పల్లెలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శనివారం రోజున స్వామివారి అభిషేకానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు పసుపులేటి బ్రహ్మయ్య తనయుడు పసుపులేటి పవన్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తదుపరి స్వామివారికి అభిషేకం పసుపులేటి పవన్ కుమార్ చేతులమీదుగా అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులచే మాజీ మంత్రి తనయుడు పసుపులేటి పవన్ కుమార్ కీ ఘనంగా శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు సిగా జయరాం పసుపులేటి చంద్రశేఖర్ పసుపులేటి నాగేంద్ర ఇతర భక్తులు అభిషేకమూలో పాల్గొన్నారు.




## వివాహ వేడుకలలో పాల్గొన్న పెద్దవూర బిఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ రవి నాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం
పెద్దవూర మండలం పాల్తి తండా గ్రామ వాస్తవ్యులు పాల్తి శంకర్ నాయక్ కుమారుడు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ ఎస్టీసెల్ అధ్యక్షులు రమావత్ రవి నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు రమావత్ శంకర్ నాయక్ రామకృష్ణ వెంకటేశ్వర్లు కృష్ణ నరేష్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి చేసుకోవాలని యువతీకి బెదిరింపులు...

అరెస్టు చేసి రిమాండ్ కి పంపిన కాచిగూడ పోలీసులు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 17 హైదరాబాద్ పెళ్లి చేసుకోవాలంటూ ఓ యువకుడు యువతని గత కొన్ని నెలలుగా వేధింపులకు గురి చేసిన ఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. తనను పెళ్లి చేసుకోపోతే చంపుతాను అంటూ ఆమె ఇంటికి వెళ్లి కత్తితో బెదిరింపులకు దిగిన ఉన్మాది ఆ వేధింపులు భరించలేక కాచిగూడ పోలీస్ స్టేషన్ లో యువతి ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు కాచిగూడ పోలీసులు ఆ యువకుడిని అదుపులోకి తీసుకొని విచారించి రిమాండ్ కు తరలించారు ఈ ఘటనపై కాచిగూడ పోలీసులు మాట్లాడుతూ వేధింపులకు మౌనంగా భరించకండి సోషల్ మీడియా ద్వారా గాని నేరుగాని ఎవరైనా మిమ్మల్ని వేధింపులు గురిచేసిన బ్లాక్ మెయిలింగ్ పాల్పడిన తక్షణమే పోలీసులను ఆశ్రయించాలని వారు సూచించారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన.

# నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కలానాగురు సాగర్ నియోజకవర్గం
నల్లగొండ జిల్లానాగార్జునసాగర్ నియోజకవర్గంతిరుమలగిరి సాగర్ మండలం,బోయగూడెం గ్రామంలోమాతంగి కాశయ్య మాతృమూర్తి,దుర్గమ్మ గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారి నివాసంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన.నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి దుర్గమ్మ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్సీ తో పాటు. మాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజు యాదవ్, తాజా మాజీ సర్పంచ్ నెమలి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ వంగూరి కృష్ణ ప్రసాద్,గ్రామ రైతుబంధు సమితి అధ్యక్షుడు కూన్ రెడ్డి లింగారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ మాలెసత్యం రెడ్డి, నెమలిదుర్గారెడ్డి, తెనాలి సాయిరాం రెడ్డి, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు కేఎస్ఎన్ రాజు, లింగాల రవి, తదితరులు పాల్గొన్నారు.




## భూ సమస్యలపై గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమం లో ఎక్స్ హోమ్ మినిస్టర్

# కుందూరు జానా రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం
తిరుమలగిరి సాగర్ మండలం నెల్లికల్ లొ భూమి సమస్యల పరిస్కారం కొరకు రైతుల ముఖ ముకి కార్యక్రమంలో పాల్గొన్న ఎక్స్ మాజీ హోమ్ మినిస్టర్ కుందూరు జానారెడ్డి , డిప్యూటి కలెక్టర్ ,జిల్లా పరిషత్తు మాజీవైస్ చైర్మన్ కర్నాటిలింగారెడ్డి , ఎమ్మార్వో అనిల్,హాలియా మార్కెట్ వైస్ ఛైర్మన్ చంద్రశేఖర్ మరియు నెల్లికల్ గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నాగరాజు నేతృత్వంలోని

# 'అశ్రిత'కు జాతీయ పురస్కారం


దేశవ్యాప్తంగా 260 స్వచ్ఛంద సంస్థల మధ్య ఉత్తమ ఎన్జీఓగా ఎంపిక

చిన్నారుల హక్కుల కోసం అంకిత సేవలకుగాను అశ్రితకు గౌరవనీయ గుర్తింపు



హైదరాబాద్, మే 17 మన సాక్షి గొంతుక ప్రతినిధి):చిన్నారుల హక్కుల పరిరక్షణకు అంకితంగా పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థ 'అశ్రిత,యాక్సెస్ టు జస్టిస్: జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. మొత్తం 260కి పైగా ఎన్జీఓల మధ్య నిర్వహించిన సమీక్షలో ఉత్తమ స్వచ్ఛంద సంస్థగా ఎంపికై ఆల్ ఇండియా అవార్డును అందుకుంది.ఈ సందర్భంగా అశ్రిత డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ"ఇది మా టీమ్ అందరికీ గర్వకారణం. చిన్నారుల సంక్షేమం కోసం మా చైల్డ్ కౌన్సిలర్లు, లీగల్ అడ్వకేట్స్, ఫీల్డ్ కోఆర్డినేటర్లు, కమ్యూనిటీ వర్కర్లు నిరంతరం శ్రమిస్తున్నారు. బాల కార్మికులు, అనాథలు, లైంగికంగా బాధపడిన చిన్నారులకు న్యాయ సహాయం అందిస్తూ వారి జీవితాల్లో మార్పు తెస్తున్నాం. ఈ అవార్డు మాకు మరింత బాధ్యతను అప్పగించింది. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మందికి సేవలందించే దిశగా ముందడుగు వేస్తాం,అన్నారు.అశ్రిత సేవలు చిన్నారుల హక్కుల పరిరక్షణలో దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ పురస్కారం సంస్థపై నమ్మకాన్ని పెంచిందని, ఇది కొత్త కార్యక్రమాలకు బలం కలిగిస్తుందని అశ్రిత వర్కర్లు తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన

# నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి నల్గొండ జిల్లానల్లగొండ జిల్లాఎస్పీ కన్వెన్షన్ హాల్ హౌసింగ్ బోర్డ్ మిర్యాలగూడ నందుమిర్యాలగూడ పట్టణ వాస్తవ్యులునెమ్మి కంటి వెంకటరమణ కుమారుడు, సోనీ రాజ్ - ఝాన్సీ రాణి వివాహ రిసెప్షన్ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటుమిర్యాలగూడ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,పిసికే ప్రసాద్, రాంజీ,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాధారణ చూసి ఓర్వలేకే

# రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు...

నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్ దేశంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతు దేశ ప్రజలకు అండగా నిలుస్తు భరోసానిస్తున్న పార్లమెంటు ప్రతిపక్ష నేత కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ కి దేశంలో పెరుగుతున్న ప్రజాదారణ చూసి ఓర్వలేకనే బిజెపి మోడీ ప్రభుత్వం- ఎన్డీఏ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు అక్రమ కేసులు పెడుతున్నారని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మాదాసి శ్రీధర్ మండిపడ్డారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ సూచనలతో శనివారం పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ,ఎన్డీఏ కూటమి ప్రభుత్వాల దిష్టిబొమ్మను దహనం చేసి పెద్ద ఎత్తున మోడీ, బిజెపి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు. పెద్ద ఎత్తున జాతీయ రహదారిపై వాహనాలు కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి.అనంతరం పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ.బీహార్ రాష్ట్రంలోని దర్భంగాలో అంబేద్కర్ యూనివర్సిటీలో దళిత విద్యార్థులతో ముఖాముఖి ఏర్పాటు కార్యక్రమానికి వెళ్తున్న పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారిని పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకునే ప్రయత్నం చేసిన ఫలితం లేకపోవడంతో అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.రాహుల్ గాంధీ ఒత్తిడితోనే దేశంలో కులగనన జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు.వెంటనే కేసులను ఎత్తివేసి ప్రజా నాయకుడు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండాల క్రాంతి,దామెర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల సుధాకర్,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్రవణ్,గీసుకొండ మండలం కొక్కొరకొండ కిరణ్, ఉపాధ్యక్షులు జంగిలి వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు మంద ప్రవీణ్,రతన్,సయ్యద్ కరీం,అర్షం మురళీ,మాదాసి రాజు, విజయకుమార్,శ్రీశైలం,షేరిఫ్, నేమ్రాత్,పోలేపాక ప్రశాంత్,సతీష్, గోల్కొండ సందీప్, నల్ల శ్రీధర్,గడ్డం వెంకటేష్ క్రాంతి యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉరుములతో కూడిన వర్షానికి ఇల్లు కూలిన ఘటన బాధితునికి తక్షణ సాయం అందించండి



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పులిచర్ల గ్రామంలో ఇటీవల కురిసిన ఉరుములతో కూడిన భారీ వర్షాల కారణంగా, స్థానిక వ్యక్తి షేక్ చిన్న బాష మియా మిద్దె కూలిపోవడం అత్యంత విషాదకరమైన సంఘటన. ఈ ఘటనలో ఆయన కుటుంబం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నదని బిసి సమాజ్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంలో అధికారులు వెంటనే స్పందించి సంఘటనా స్థలాన్ని సందర్శించి బాధితునికి తక్షణ సాయం అందించాలని, నివాస నిర్మాణం కోసం ప్రభుత్వం వెంటనే ఇల్లు మంజూరు చేయాలని బిసి సమాజ్ గట్టి డిమాండ్ చేస్తున్నది.బిసి వర్గాలు ఎల్లప్పుడూ రాజకీయంగా మరియు సామాజికంగా ఎదురుదెబ్బలు తినే స్థితిలో ఉంటున్నాయని, ఈ తరహా సందర్భాల్లో ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి తగిన రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని బొడ్డుపల్లి చంద్రశేఖర్ పేర్కొన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, బీసీ వర్గాల కోసం ప్రత్యేక హౌసింగ్ పథకాలు రూపొందించాలని బిసి సమాజ్ డిమాండ్ చేస్తున్నది.బిసి సమాజ్
ఉమ్మడి నల్గొండ జిల్లా



## అధిక రక్తపోటు సైలెంట్ కిల్లర్ జాగ్రత్త అవసరం..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 17 హైదరాబాద్ మానవాళి జీవితంలో హైపర్ టెన్షన్ అధిక రక్తపోటు చాలా ప్రమాదకరమని ఇది ఓ రకంగా సైలెంట్ కిల్లర్ అని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఉమా గౌరీ తెలిపారు. మే 17 వరల్డ్ హైపర్ టెన్షన్ డే సందర్భంగా హైదరాబాద్ కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ప్రజలకు అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం మే 17న వరల్డ్ హైపర్ టెన్షన్ డే ను జరుపుకుంటున్నట్లు ఉమా గౌరీ తెలిపారు. ఈ సందర్భంగా పలు కాలనీలలో ప్రజలకు బీపీ పరీక్ష నిర్వహిస్తూ అధిక రక్తపోటు ఉంటే ఏ విధంగా తగ్గించుకోవాలో దానివల్ల శరీరంలో ఏ విధంగా నష్ట ఉంటుందో సూచనలు ఇస్తూ ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారులు నిర్వహించారు.

## పురుగుల మందు తాగుతనాని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:ఈనెల 10వ తారీకున (శనివారం) పోలీస్ స్టేషన్ ఆవరణలో పురుగుల మందు తాగుతానని పోలీస్ వారిని బెదిరించి, వారి విధులకు ఆటంకం కలిగించిన కొప్పోల్ గ్రామానికి చెందిన ఐతరాజు రమేష్ తండ్రి వెంకటయ్య పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగులను బెదిరించి వారు విధులకు ఆటంకం కలిగించిన మరియు బెదిరింపులకు గురిచేసిన వారిపై కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి.

## ఉమ్మడి మహబూబ్ నగర్ డిసిసిబి బ్యాంకుకు ఐఎస్ఓ గుర్తింపు

### చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డికి పిఎసిఎస్ చైర్మన్ల ఫోరం అభినందనలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి, మహబూబ్ నగర్:ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి) సమర్థవంతమైన సేవల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందుతోంది. చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి నాయకత్వంలో బ్యాంకు నాణ్యతా ప్రమాణాలతో నిర్వహించబడుతున్న సేవలకు గుర్తింపుగా ఐఎస్ఓ (%×యూ%) సర్టిఫికేట్ లభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేతులమీదుగా ఈ సర్టిఫికేట్ అందుకోవడం పట్ల పలువురు అభినందనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లా పిఎసిఎస్ చైర్మన్ల ఫోరం తరఫున ప్రధాన కార్యదర్శి పాలెం సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ బ్యాంకు సేవలలో పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణకు ఇది బలమైన గుర్తింపు. చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, నాయకత్వంలో డిసిసిబి ముందుందు మరిన్ని గౌరవాలు అందుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాం. ఈ విజయంతో సహకార రంగం పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుంది" అని అన్నారు. పిఎసిఎస్ చైర్మన్ల ఫోరం సభ్యులు బ్యాంకు చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా డిసిసిబి అదర్శకంగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వైరా ఎమ్మెల్యేని కలిసిన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు




మన సాక్షి గొంతుక న్యూస్/ వైరా ప్రతినిధి కామా శ్రీహరివైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ సామాజిక ఉద్యమ నేత గౌరవరపు డేవిడ్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మూడు దశాబ్దాల మాదిగ దండోరా ఉద్యమ ఫలితంగా ఏబిసి వర్గీకరణ సాధించామని తెలంగాణలో ఏ బి సి వర్గీకరణ చట్టబద్ధత చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు మాదిగ ఉపకులాలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని ఏ బి సి వర్గీకరణ అమలు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జూన్ మొదటి వారంలో జరిగే మాదిగ ఉపకులాల విజయోత్సవ సభలను జయప్రదం చేయాలని కోరారు కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు దుపేల్లి శ్రీను మాదిగ పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయాలి

### బీజేపీ మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం



మన సాక్షి గొంతుక/మల్యాల బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో మల్యాల మండల కేంద్రంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత 15 సంవత్సరాలుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని హిందూ ఏక్తాయాత్రను కరీంనగర్ లో నిర్వహిస్తున్నారు. హిందూ బంధువులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ బిజెపి నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, నేరెళ్ల శ్రవణ్ కుమార్, మాజీ ఎంపీటీసీలు, సంగని రవి, కొల్లూరు గంగాధర్, రాజయ్య, రాచర్ల రమేష్, రాజు, నులుగొండ సురేష్, పిల్లి రాజశేఖర్, బూత్ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## నేత్ర దానం చేసిన లయన్ లక్ష్మీ నారాయణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ పట్టణానికి చెందిన వ్యాపారి లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ సభ్యుడు లయన్ మాదంశెట్టి లక్ష్మీ నారాయణ (71) శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. కుటుంబ సభ్యుల అనుమతి తో నేత్ర దానం చేసి ఇరువురు అందులకు చూపు కల్పించుటకు దోహదపడ్డారు. నేత్రదానం స్వీకరించిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల వరంగల్ ప్రతినిధి గోకారపు నరేందర్ నేత్ర దాత కుమారుడు మాదంశెట్టి రాము కు ధృవ పత్రం అందజేశారు. కొద్ది రోజులుగా అస్వస్థతో ఉన్న లక్ష్మీనారాయణ మే 17 న శాశ్వతంగా కన్ను మూసారు. మృతి వార్త తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆబాద్ అధ్యక్షుడు డా. నాగేశ్వర్ రావు, పూర్వ జిల్లా గవర్నర్ లు డా. డి. లవకుమార్ రెడ్డి, కన్న పరశు రాములు, జోన్ చైర్మన్ శ్రీభాష్యం రఘు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు డా. గంగిశెట్టి ప్రమోద్ కుమార్ గుప్త, మాజీ ఎం ఎల్ ఏ, సి. హెచ్ రాజిరెడ్డి, సిపిఐ నాయకులు సంతాపం ప్రకటించి నివాళు లర్పించారు. పారిశ్రామిక వాడ ప్రముఖులు, లయన్స్ నాయకులు ఆర్యవైశ్య మహాసభ సభ్యులు, పుర ప్రముఖులు రాజకీయ నాయకులు పారిశ్రామికవాడలో ఉన్న ఆయన గృహం సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. దివంగత లక్ష్మీనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని దుఃఖిత కుటుంబ సభ్యులకు ఓదార్పు పలికిన వారిలో కత్తుల రాజిరెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, చింతకింది మల్లేశం, బక్క నాగరాజు, రాముని శ్రీనివాసులు, బుస్స సిద్దేశ్వర్, ఎం. అశోక్, వేంకటలింగం, టి. వెంకట మల్లారెడ్డి, రేణుకుంట కృష్ణ, బెజుగం బిక్షపతి తదితరులు ఉన్నారు.



## జపాల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల: రంగారెడ్డి జిల్లా మంచాల మండల పరిధిలోని జాపాల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం కొరకు ఆసక్తి కనపరుస్తున్నారని, తల్లిదండ్రులు కూడా ప్రైవేట్ పాఠశాలల్లో డబ్బులు కట్టి చదివించడం వల్ల ఉపయోగం లేదని వారి అభిప్రాయం వ్యక్తం చేశారు . గ్రామాలలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి తల్లిదండ్రులను మోటివేట్ చేసి పాఠశాల పట్ల ఆసక్తి కలిగేలాగా చేస్తే అడ్మిషన్లు పెరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులు ఉచితంగా లభిస్తున్నాయని, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, డిజిటల్ విద్య ,కంప్యూటర్ విద్య అందిస్తూ ఉచిత నోట్ బుక్స్, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత యూనిఫామ్స్ అన్ని రకాల సౌకర్యాలు అందిస్తున్నప్పటికిని రోజు రోజుకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గడం పట్ల కాస్త విచారం ఉన్నప్పటికీని ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులనుకలిసి బడిబాట కార్యక్రమం నిర్వహిస్తూ, పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడం కొరకు కృషి చేస్తున్నామని ప్రధానోపాధ్యాయులు భీమ్లా నాయక్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయానంద్, వనజ, లింగం పాల్గొన్నారు.



## పేదింటి ఆడపడుచు వివాహానికి 5వేల రూపాయలు ఆర్థిక సాయం

### మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో నిరు పేద కుటుంబానికి చెందిన గిరమోని సుగుణమ్మ కూతురు వివాహానికి 5వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి. ఈ నగదు రూపాయలను కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్, ఆరుట్ల మాజీ ఎంపీటీసీ కావాలి శ్రీనివాస్ ముదిరాజ్, సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలోబిజెపి పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు నుకం రాజుముదిరాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు జిలమోని శ్రీనివాస్ ముదిరాజ్ ,బుస్సు వంశిముదిరాజ్ ,తదితరులు పాల్గొన్నారు.



## ఎంజీబీఎస్ వద్ద, బాల కార్మికుల రక్షణ

### చైల్డ్ లేబర్ నిర్మూలనకు ఎన్జీవోలు, పోలీసుల సంయుక్త చర్య

### చిన్నారుల హక్కుల పరిరక్షణే మా కర్తవ్యమంటున్న మాధవి రెడ్డి

హైదరాబాద్, మే 17 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):నగరంలోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) సమీపంలో శుక్రవారం నిర్వహించిన సంయుక్త తనిఖీల్లో 6 మంది బాల కార్మికులు గుర్తించబడ్డారు. చైల్డ్‌లైన్ ప్రతినిధులు, ఎన్జీవోలు, పోలీస్ శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ రక్షణ చర్యలో పిల్లలను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ చర్యలో చైల్డ్‌లైన్ ప్రతినిధి, మాధవి, దశరథ్, వీరబాబు,రాధికా, అశోక్, పోలీసులు,భాగస్వామ్యమయ్యారు. పిల్లల భద్రత కోసం ఫీల్డ్ జీడి నమోదు చేసి తగిన సూచనలతో తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు."చిన్నారుల హక్కులు కాపాడటమే మా మొదటి కర్తవ్యం," అని రాధిక పేర్కొన్నారు. బాల కార్మికుల సంచారం ఎక్కువగా బస్టాండ్లు, మార్కెట్లు వంటి ప్రాంతాల్లో కనిపిస్తోందని, వారిని గుర్తించి ప్రభుత్వ పథకాలలో చేర్చే పనిలో ఉన్నామని చెప్పారు. పోలీసు విభాగం ఒక అధికారి మాట్లాడుతూ,బాల కార్మికులను గుర్తించే పనిలో ఎన్జీవోల సహకారం అమూల్యంగా ఉంది. మేము క్రమం తప్పకుండా చైల్డ్‌లైన్, శిశు సంక్షేమ శాఖలతో కలిసి పనిచేస్తున్నాం," అని తెలిపారు. ఎన్జీవో సభ్యుడు సురేష్ మాట్లాడుతూ, "ఇటువంటి సంయుక్త తనిఖీలు అందరికి బాధ్యతను గుర్తు చేస్తాయి. ప్రతి ఒక్కరూ స్పందన కలిగి ఉండాలి," అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ్, శంకర్, సాయిలు, స్రవంతి, షేక్ జానీబీ, ప్రవీణ్, లత తదితరులు పాల్గొన్నారు



## ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసివేసే కుట్ర మానుకోవాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసివేసే కుట్ర చేస్తుందని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య అన్నారు. శనివారం నానక్ నగర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని మాట్లాడుతూ.. హామీ చట్టాన్ని తీసివేసే కుట్రలో భాగంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ చట్టానికి 2 లక్షల 50 వేల కోట్ల నుండి 86 వేల కోట్లకు రూపాయల బడ్జెట్ తగ్గించిందని,ఎర్రటి ఎండలో పని చేస్తున్న 2 నెలల నుండి కూలి డబ్బులు రాకా పోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ప్రతి వారం డబ్బులు ఇవ్వక పోవడం సమ్మర్ అలావెన్స్ లు రద్దు చేయటం పే స్లిప్పులు ,పని ప్రదేశలలో కనీస సౌకర్యాలు, కల్పించడం, నీళ్లు ఇవ్వడం లేదని, 2సార్లు ఫొటో తీసే విధానం లాంటివి ఉపాధి హామీలో అనేక మార్పులు చేర్పులు చేసి కూలీలను పొమ్మనలేక పొగ పెట్టె పద్ధతులో కేంద్ర బిజెపి ప్రభుత్వం వ్యహరిస్తుంది. కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తూ రోజు కూలి 600 రూపాయలు ఇయ్యాలి సంవత్సరానికి 200రోజులు పని కల్పించాలి . పే స్లిప్పులు ఇవ్వాలి పనిముట్లు ఇవ్వాలి. పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి . ఫీల్డ్ అసిస్టెంట్ 2నెలల జీతం ఇవ్వాలి. మే 30న రాష్ట్ర వ్యతంగా కలేక్టర్ ఆఫీస్ ల ముందు జరిగే ధర్నాలో వేలాది మంది కూలీలు పాల్గొని బీజేపీ ప్రభుత్వం మెడలు వంచి ఉపాది హామీ చట్టాన్ని కపాడుకోవాలిని కోరుతూ ఈ 2 కార్యక్రమాలల్లో కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయ ప్రదం చేయాల్చిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా నాయకులు బర్ల మల్లేష్, రాంరెడ్డి ,పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద 50 వేల మందితో త్రివర్ణ పతాక ర్యాలీ

### దేశ గౌరవానికి భారత సైన్యం నిలువెత్తు ఉదాహరణ: సార కుమార్ గౌడ్



హైదరాబాద్, మే 17(మన సాక్షిగొంతుక ప్రతినిధి):భారత సైన్యం విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ సందర్భంగా నేటి ఉదయం హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద 50 వేల మందితో భారీ త్రివర్ణ పతాక ర్యాలీ నిర్వహించబడింది. పార్టీలకతీతంగా జరిగిన ఈ గౌరవ ర్యాలీలో దేశభక్తితో ఊపిరి పీల్చే యువత, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ సోషల్ మీడియా తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ సార కుమార్ గౌడ్ మాట్లాడుతూ, "ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం ద్వారా భారత సైన్యం దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటింది. ప్రతి భారతీయుడు ఈ ఘనత పట్ల గర్వపడాలి. దేశభక్తి అనేది ఒక పార్టీకి పరిమితమయ్యే అంశం కాదు ఇది మన ప్రతి ఒక్కరిలో నాటాల్సిన స్ఫూర్తి" అని పేర్కొన్నారు. సార కుమార్ గౌడ్ మాట్లాడుతూ, "ఈ త్రివర్ణ ర్యాలీలో పాల్గొనడం నాకు గొప్ప గౌరవం. మన సైనికుల ధైర్యం, తెగువకు నిత్యం సెల్యూట్ చేస్తున్నా,"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర నాయకులు, ఈశ్వరప్ప (బీజేపీ ఓబీసీ జనరల్ సెక్రటరీ), తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు."దేశ రక్షణకు సైన్యం చేస్తున్న త్యాగాన్ని గుర్తిస్తూ ప్రతిఒక్కరూ ఒక త్రివర్ణ పతాకాన్ని గర్వంగా ఊపాలి" అంటూ పలువురు నేతలు పిలుపునిచ్చారు.